ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ: 27.12.2025 సమయం: 07.05 గంటలు

ముఖ్యాంశాలు

1. ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఈరోజు, రేపు న్యూఢిల్లీలో జరిగే ప్రధాన కార్యదర్శుల ఐదవ సమావేశానికి అధ్యక్షత వహిస్తారు.

2. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈరోజు నుండి గోవా , కర్ణాటక, జార్ఖండ్ లలో నాలుగు రోజుల పర్యటనకు బయలుదేరి వెళతారు.

3. దేశవ్యాప్తంగా ఉమ్మడి ఉగ్రవాద నిరోధక దళం నిర్మాణాన్ని ఏర్పాటు చేయాలని హోం శాఖ మంత్రి అమిత్ షా పిలుపునిచ్చారు.

4. తిరువనంతపురంలో నిన్న జరిగిన మహిళల మూడో టీ20 అంతర్జాతీయ క్రికెట్ మ్యాచ్‌లో భారత్, శ్రీలంకను 8 వికెట్ల తేడాతో ఓడించింది.

**PM-CHIEF SECRETARIES**

ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఈరోజు, రేపు న్యూఢిల్లీలో జరిగే ప్రధాన కార్యదర్శుల ఐదవ సమావేశానికి అధ్యక్షత వహిస్తారు. నిన్న ప్రారంభమైన మూడు రోజుల ఈ సమావేశం , జాతీయ అభివృద్ధి ప్రాధాన్యతలపై నిర్మాణాత్మక , నిరంతర సంభాషణ ద్వారా కేంద్ర-రాష్ట్ర భాగస్వామ్యాన్ని బలోపేతం చేయడం లక్ష్యంగా పెట్టుకున్నారు. ప్రధానమంత్రి సహకార సమాఖ్యవాద దార్శనికతలో భాగమైన ఈ సమావేశం , కేంద్రం, రాష్ట్రాలు సహకరించుకునే వేదికగా పనిచేస్తుంది. రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలు అనుసరించాల్సిన ఉత్తమ పద్ధతులు ,

వ్యూహాలను కవర్ చేసే 'వికత్ భారత్ కోసం మానవ మూలధనం' అనే అంశంపై ఈ సమావేశం దృష్టి సారిస్తుంది. విద్య, నైపుణ్యం, ఉన్నత విద్య, క్రీడలు, పాఠ్యేతర కార్యకలాపాలు అనే ఐదు కీలక రంగాలపై చర్చలు జరుపుతారు. రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల ప్రధాన కార్యదర్శులు , సీనియర్ అధికారులు, ఇతర నిపుణులు ఈ సమావేశంలో పాల్గొంటున్నారు.

**NSD**

**PREZ-VISIT**

రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈరోజు నుండి గోవా , కర్ణాటక, జార్ఖండ్ లలో నాలుగు రోజుల పర్యటనకు బయలుదేరి వెళతారు. రాష్ట్రపతి ఈ సాయంత్రం గోవాకు చేరుకుంటారు. రేపు, ఆమె కర్ణాటకలోని కార్వార్ నౌకాశ్రయం నుండి ఒక జలాంతర్గామిలో సముద్రయానం చేస్తారు. మరుసటి రోజు , రాష్ట్రపతి జార్ఖండ్‌లోని జంషెడ్‌పూర్‌లో ఓల్ చికీ శతాబ్ది ఉత్సవాలకు హాజరవుతారు. అదే రోజు , రాష్ట్రపతి ఎన్ఐటి జంషెడ్‌పూర్ 15వ స్నాతకోత్సవంలో కూడా ప్రసంగిస్తారు. ఈనెల 30వ తేదీన జార్ఖండ్‌లోని గుమ్లాలో జరిగే అంతర్రాష్ట్ర జన సాంస్కృతిక సమాగమ్ సమారోహ్ - కార్తీక్ యాత్రలో రాష్ట్రపతి ప్రసంగిస్తారు.

**NSD**

**SHAH-COUNTER TERRORISM**

దేశవ్యాప్తంగా ఉమ్మడి ఉగ్రవాద నిరోధక దళం నిర్మాణాన్ని ఏర్పాటు చేయాలని హోం శాఖ మంత్రి అమిత్ షా పిలుపునిచ్చారు. దీనిని వీలైనంత త్వరగా దానిని అమలు చేయాలని రాష్ట్ర పోలీస్ డైరెక్టర్ జనరల్ ను ఆదేశించారు. దేశవ్యాప్తంగా పోలీసులకు ఉమ్మడి ATS నిర్మాణం, ప్రతి స్థాయిలో ఉగ్రవాద దాడులను ఎదుర్కోవడానికి ఏకరీతిగా సిద్ధం కావడానికి దోహదపడుతుందని ఆయన అన్నారు. న్యూఢిల్లీలో జాతీయ దర్యాప్తు సంస్థ నిర్వహించిన రెండు రోజుల 'ఉగ్రవాద నిరోధక సమావేశం-2025'ను ప్రారంభించిన తర్వాత అమిత్ షా నిన్న మాట్లాడారు. ఉమ్మడి ATS చట్రాన్ని అభివృద్ధి చేయడానికి NIA విస్తృతంగా పనిచేసిందని , ఇప్పటికే రాష్ట్ర పోలీసు దళాలతో దీనిని పంచుకుందని ఆయన పేర్కొన్నారు . మన దేశం ఉగ్రవాద నిరోధక సామర్థ్యాలను మరింత పెంపొందించడానికి దేశంలో , ప్రపంచంలో జరిగిన ప్రతి

ఉగ్రవాద సంఘటనను అన్ని సంస్థలు విశ్లేషించాలని కోరారు.

**NSD**

**WCD- CHILDREN**

పిల్లలే దేశానికి భవిష్యత్తు అని, వికసిత భారత్ కు సృష్టికర్తలని కేంద్ర మహిళా సాధికారత, శిశు అభివృద్ధి శాఖ మంత్రి అన్నపూర్ణా దేవి అన్నారు. న్యూఢిల్లీలో ప్రధానమంత్రి రాష్ట్రీయ బాల్ పురస్కార్ గ్రహీతలతో నిన్న జరిగిన విందు కార్యక్రమంలో మంత్రి మీడియాతో మాట్లాడుతూ... పిల్లలు చేసిన విశేష కృషిని ప్రశంసించారు. దేశం కోసం చేసే ఏ పనైనా ధైర్యసాహసాలతో చేసిన కృషే అని మంత్రి చెప్పారు. ఈ సందర్భంగా, మంత్రి 17 మంది అవార్డు గ్రహీతలను సత్కరించారు. పిల్లలతో ముచ్చటించారు. ఈ కార్యక్రమంలో మహిళా సాధికారత , శిశు అభివృద్ధి శాఖ సహాయ మంత్రి సావిత్రి ఠాకూర్ , పలువురు ప్రముఖులు కూడా పాల్గొన్నారు.

**NSD**

**NADDA- TB MUKT BHARAT**

2027 నాటికి టీబీ ముక్త్ భారత్ సాధించడానికి మిషన్-మోడ్ ఆరోగ్య సంరక్షణ సంస్కరణలు , కృషి వేగవంతం చేయాలని కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి జగత్ ప్రకాష్ నడ్డా పిలుపునిచ్చారు. న్యూఢిల్లీలో మధ్యప్రదేశ్ , ఛత్తీస్‌గఢ్ అధికారులతో నిన్న జరిగిన ఉన్నత స్థాయి సమీక్షా సమావేశానికి అధ్యక్షత వహించిన నడ్డా, బలమైన ఔషధ నియంత్రణ ప్రాముఖ్యతను, మొత్తం సరఫరా గొలుసు నిరంతర పర్యవేక్షణను వివరించారు. నాణ్యమైన వైద్య పరీక్షలు ఆరోగ్య సంరక్షణకు బలమైన ఆధారమని కేంద్ర మంత్రి చెప్పారు. ప్రాథమిక, ద్వితీయ, తృతీయ స్థాయిలలో డయాగ్నస్టిక్ సేవలను బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. ఆసుపత్రి పరిపాలనను వృత్తిపరంగా మార్చాల్సిన అవసరం ఉందని , రక్త బ్యాంకులు , ఆసుపత్రి వ్యవస్థలు, భద్రతా ప్రోటోకాల్‌ల నియంత్రణను కఠినతరం చేయాల్సిన అవసరాన్ని ఆయన నొక్కి చెప్పారు.

**NSD**

**ZELENSKYY- TRUMP**

ఈ వారాంతంలో తాను అమెరికాలోని ఫ్లోరిడాలో అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తో సమావేశమవుతానని ఉక్రెయిన్ అధ్యక్షుడు వ్లోదోమిర్ జెలెన్స్కీ చెప్పారు. రేపు జరిగే ఈ సమావేశంలో ఉక్రెయిన్ కు భద్రతా హామీలు అంశపై తాము చర్చిస్తామని రాజధాని కీవ్ లో జెలెన్స్కీ చెప్పారు. గత నాలుగు సంవత్సరాలుగా జరుగుతున్న రష్యా, ఉక్రెయిన్ యుద్ధానికి ముగింపు పలికేందుకు అమెరికా నేతృత్వంలో సాగుతున్న దౌత్య కృషిలో ఇది తాజా పరిణామం.

**NSD**

**JAIPUR-ACCIDENT**

రాజస్థాన్ లో నిన్న చురు జిల్లాలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఐదుగురు చనిపోయారు. మరో ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారు. సందువా పోలీస్ స్టేషన్ పరిధిలో ఒక భారీ వాహనం కారును ఢీకొనడంతో ఈ ఘటన జరిగిందని పోలీసులు తెలిపారు. కారు లోని మహిళతో సహా నలుగురు అక్కడక్కడే చనిపోయారు. మరొకరు బికనీర్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరణించారు.

**NSD**

**WOMEN'S CRICKET**

తిరువనంతపురంలో నిన్న రాత్రి జరిగిన మహిళల మూడో టీ20 అంతర్జాతీయ క్రికెట్ మ్యాచ్‌లో భారత్ , శ్రీలంకను 8 వికెట్ల తేడాతో ఓడించిం ది. ఐదు మ్యాచ్‌ల సిరీస్‌లో 3-0 ఆధిక్యంతో సిరీస్‌ను కైవసం చేసుకుంది. 113 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన భారత్, షఫాలీ వర్మ 42 బంతుల్లో చేసిన 79 పరుగుల సహాయంతో కేవలం 13.2 ఓవర్లలోనే రెండు వికెట్ల నష్టానికి 115 పరుగులు చేసి విజయం సాధించింది. అంతకుముందు, మొదట బ్యాటింగ్ చేసిన శ్రీలంక నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 112 పరుగులు చేసింది.

**NSD**

**MEA-BRIEFING**

బంగ్లాదేశ్‌లో మైనారిటీలపై నిరంతరాయంగా జరుగుతున్న శత్రుత్వం తీవ్ర ఆందోళన కలిగించే విషయమని భారత్ పేర్కొంది. విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రతినిధి రణధీర్ జైస్వాల్ నిన్న

న్యూఢిల్లీలో మీడియా తో మాట్లాడుతూ ... బంగ్లాదేశ్‌లోని మైమెన్‌సింగ్ నగరంలో ఇటీవల జరిగిన హిందూ యువకుడి దారుణ హత్యను మన దేశం ఖండిస్తోందని , ఈ నేరానికి పాల్పడిన వారిని చట్టం ముందు నిలబెట్టాలని అన్నారు. బంగ్లాదేశ్‌లో తాత్కాలిక ప్రభుత్వ హయాంలో హత్యలు, దహనం, భూ కబ్జా కేసులతో సహా మైనారిటీలపై జరిగిన 2 వేల 900 హింసాత్మక సంఘటనలను స్వతంత్ర వర్గాలు నమోదు చేశాయని ఆయన అన్నారు. కాగా, H-1B వీసా సమస్యపై విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రతినిధి మాట్లాడుతూ , H-1B వీసాలు కలిగి ఉన్న భారతీయ పౌరులకు కలిగే అంతరాయాలను పరిష్కరించడానికి , తగ్గించడానికి మన దేశం అమెరికాతో చురుకుగా సంప్రదింపులు జరుపుతోందని అన్నారు.

**NSD**

**RAILWAYS-SPECIAL TRAINS**

పండుగలు, రద్దీ సమయాల్లో ప్రయాణం సాఫీగా సాగేలా చూసేందుకు భారతీయ రైల్వేలు ఈ సంవత్సరం 43 వేలకు పైగా ప్రత్యేక రైళ్లను నడిపింది. ఈ సంవత్సరం మహా కుంభమేళా కోసం రైల్వే మంత్రిత్వ శాఖ పెద్ద ఎత్తున ప్రత్యేక రైళ్ల ను నడిపిందని తెలిపింది. మహా కుంభమేళా సమయంలో యాత్రికుల రాకపోకలను సులభతరం చేయడానికి సుమారు 17 వేల 340 ప్రత్యేక రైలు ట్రిప్పులను నడిపారు. హోలీ పండుగ సందర్భంగా సుమారు 1,144 ప్రత్యేక రైళ్లను నడిపినట్లు, ఇది గత సంవత్సరం హోలీ సమయంలో నడిపిన రైళ్ల సంఖ్యకు దాదాపు రెట్టింపు అని పేర్కొంది.

**NSD**

**SWATI MP-I 27.12.2025**

## PM-CHIEF SECRETARIES

Prime Minister Narendra Modi will chair the fifth National Conference of Chief Secretaries in New Delhi today and tomorrow. The three-day Conference which began yesterday, is aimed at strengthening Centre–State partnership through structured and sustained dialogue on national development priorities. Anchored in the Prime Minister’s vision of cooperative federalism, this Conference serves as the forum where Centre and States collaborate, designing a unified roadmap to maximise country's

Human Capital potential and accelerate inclusive and future-ready growth.

The conference focuses on the theme 'Human Capital for Viksit Bharat' covering best practices and strategies for states and Union Territories to follow. Under this theme, special emphasis for detailed discussion, is being placed on five key areas: Early Childhood Education, Schooling, Skilling, Higher Education, Sports and Extracurricular activities.

The conference features six special sessions focusing on Deregulation in States; Technology in Governance—Opportunities, Risks, and Mitigation; AgriStack for Smart Supply Chains and Market Linkages; One State, One World-Class Tourist Destination; Atmanirbhar Bharat and Swadeshi; and Strategies for a Post-Left Wing Extremism Future.

Chief Secretaries, senior officials of all States and Union Territories and domain experts among others are taking part in the Conference. <><><>**CB/DIPENDRA/PIB/0414**

**SWATI MP-I 27.12.2025**

**PREZ-VISIT**

President Droupadi Murmu will be on a four-day visit to Goa, Karnataka, and Jharkhand beginning today. The President will leave for Goa this evening. Tomorrow, President Murmu will take a sea sortie in a submarine from Karwar Harbour in Karnataka. On Monday, the President will grace the centenary celebrations of Ol Chiki Lipi, at Jamshedpur in Jharkhand. The Ol Chiki script was created in 1925 by Raghunath Murmu for the Santali language. Ol Chiki bears a huge cultural and linguistic importance to the Santhal tribal community and serves as an important element in the maintenance of their identity, literature and heritage.

On the same day, she will also address the 15th convocation ceremony of National Institute of Technology (NIT) Jamshedpur. The President will address the Antarrajyiy Jansanskritik Samagam Samaroh-Kartik Jatra at Gumla in Jharkhand on 30th of this month.

<><><>**CB/PALLAVI/0424 HRS**

**SWATI MP-I 27.12.2025**

**SHAH-COUNTER TERRORISM**

Home Minister Amit Shah has called for establishing a common Anti-Terrorism Squad (ATS) structure across the country and directed state

Directors General of Police to implement it at the earliest. He said, common ATS structure for the police across the entire country, provides an opportunity for uniform preparation to counter terror attacks at every level. Mr Shah was speaking yesterday after inaugurating the two-day 'Anti-Terrorism Conference-2025' organized by the National Investigation Agency (NIA) in New Delhi. He noted that the NIA has worked extensively to develop a common ATS framework and has already
shared it with state police forces. He said, a uniform structure, will ensure standardised preparedness and response mechanisms at every level across the country.

The Home Minister highlighted the need for building an impenetrable and strong 'anti-terrorism grid' in the country for coming generations so that they can firmly confront the future challenges.

Mr Shah stressed that the country must stay two steps ahead as the landscape of terrorism is changing due to the use of technology in terrorist incidents. Mr Shah added that government is bringing an action plan to launch a 360-degree strike on organized crime. He emphasized that all agencies should analyze every terrorist incident that has occurred in the country and the world to further enhance India's counter-terrorism capabilities.

The Home Minister stressed that the Narendra Modi government is ruthlessly curbing terror in the country. He said this annual conference has become a platform to deal with emerging threats under Prime Minister Narendra Modi's vision of zero-tolerance against terrorism.

Mr Shah said, the investigations into the Pahalgam and Delhi blast cases are not ordinary policing but outstanding examples of watertight investigation. He added that these are also a great examples of how an alert officer can save the country from such a major crisis by remaining vigilant at all times.

<><><> **CB/PIB/SUPARNA/PALLAVI/0506 HRS**

**SWATI MP- I 27.12.2025**

**MEA-BRIEFING**

India has said the unremitting hostilities against minorities in Bangladesh is a matter of grave concern. Briefing media in New Delhi

yesterday, External Affairs Ministry spokesperson Randhir Jaiswal said, India condemns the recent gruesome killing of a Hindu youth in Mymensingh city of Bangladesh and the perpetrators of the crime must be brought to justice. He added that over 2 thousand 900 incidents of violence against minorities including cases of killings, arson, and land grabbing have been documented by independent sources during the tenure of the interim government in Bangladesh. He added that these incidents cannot be brushed aside as mere media exaggeration or dismissed as political violence.

**(BYTE-JAISWAL)**

Replying to another query on upcoming polls in Bangladesh, Mr Jaiswal said, India supports free, fair, inclusive and participatory elections in Bangladesh. The parliamentary elections in the neighbouring country are scheduled to take place on 12th of February.

On H-1B visa issue, the External Affairs Ministry Spokesperson said, India remains actively engaged with the US to address and minimise the disruptions caused to Indian nationals holding H-1B visas. Mr Jaiswal said, the government has received multiple representations from Indian nationals facing delays and difficulties in scheduling or rescheduling US visa appointments. He said India has raised these concerns with the US authorities in New Delhi and Washington DC. He added that these delays have caused extended hardships for affected individuals and their families, including disruptions to education.

**(BYTE-JAISWAL)**

<><><>**CB/SUPARNA/PALLAVI/0627 HRS**

**BS EP- I 26.12.2025**

**NADDA- TB MUKT BHARAT**

Union Health Minister Jagat Prakash Nadda today called for mission-mode health care reforms and accelerated efforts to achieve TB Mukt Bharat by 2027. Chairing a high-level review meeting with Madhya Pradesh and Chhattisgarh officials in New Delhi, Mr Nadda highlighted the importance of robust drug regulation, and continuous monitoring of the entire supply chain. He directed both States to strengthen Free Drugs and Free Diagnostics schemes by plugging supply-chain and monitoring gaps.

He informed that the Centre is working with IIM Ahmedabad to improve logistics, transparency and accountability in procurement.

Emphasising that quality diagnostics are the backbone of effective health care, the Union Minister called for strengthening diagnostic services across primary, secondary and tertiary levels. He underlined the need to professionalise hospital administration and tighten regulation of blood banks, hospital systems and safety protocols. Highlighting technology-driven solutions, Mr Nadda urged wider integration of tele-medicine to ensure specialist health care access in remote and underserved areas.

On tuberculosis, TB elimination, the Union Health Minister called for district and block-level mission-mode interventions with intensified screening, timely diagnosis, treatment adherence and nutritional support. He also proposed sensitisation workshops for MLAs to strengthen coordination with Block and Chief Medical Officers, stressing that Jan Bhagidari is essential for accountability and better health outcomes.

The meeting focused on strengthening public health systems, improving patient satisfaction, enhancing regulatory oversight and accelerating key national health programmes.

**<><>ISHANI/PALLAVI/2007 HRS**

**BS EP-I 26.12.2025**

**RAILWAYS-SPECIAL TRAINS**

Indian Railways has operated over 43 thousand special trains this year to ensure smooth travel during festivals and peak seasons. Ministry of Railways said that this year, it undertook one of its largest special train operations for Maha Kumbh. During Maha kumbh period around 17 thousand 340 special train trips were operated to facilitate the movement of pilgrims. It said, around 1 thousand 144 special train trips were operated during Holi festival which is nearly double the numbers of trains operated during Holi last year. The Ministry said that summer travel season between April to June saw the operation of 12 thousand 417 Summer Special train trips. The Railways has also made special arrangements for Chhath Puja 2025 by operating 12 thousand 383 special train trips.

**<><>PALLAVI/SUPARNA/1952 HRS**

**BS EP- II 26.12.2025**

**ZELENSKYY- TRUMP**

Ukrainian President Volodymyr Zelenskyy today said that he will meet over the weekend with US President Donald Trump in Florida. Mr. Zelenskyy told media persons in Kyiv that the two leaders will discuss security guarantees for Ukraine during Sunday's talks. The announced meeting is the latest development in the US-led diplomatic push to end the nearly four-year Russia-Ukraine war.

<><><> **PARAS/PTI/1947**

**BS EP- I 26.12.2025**
**WCD- CHILDREN**

Women Empowerment and Child Development Minister Annapurna Devi today said that the children are the future and creators of Viksit Bharat. Addressing the media during a dinner ceremony with the awardees of Pradhanmantri Rashtriya Bal Puraskar in New Delhi, the Minister lauded the children for their work. The Minister highlighted that any work done for the nation is an act of bravery. She also urged all the children nationwide to contribute in the journey of Viksit Bharat.

**Byte In GNR Mail**

On the occasion, 17 awardees were felicitated by the Minister. She also interacted with the children. The event was also attended by the Minister of State for Women Empowerment and Child Development Savitri Thakur and other dignitaries.

**<><>SAMARTHA/2101**

**BAIG: MS NP- I 26.12.2025**
**JAIPUR-ACCIDENT**

In Rajasthan, five people were killed and three others seriously injured in a road accident in Churu district this evening. Police said a trailer collided with an SUV in the Sandwa police station area. Four occupants of the SUV, including a woman, died on the spot, while another succumbed to injuries during treatment in Bikaner. The deceased have been identified as Umed Singh, Prahlad Singh and Dalip Singh of Lalgad, Raju Kanwar of Shyamsar in Nagaur district, and Narayan Ram, who later died during treatment. Police said all the SUV occupants were returning to Lalgad from

Sandwa.

**<><>BAIG/PTI/0050**

**SWATI MP-II 27.12.2025**

**WOMEN'S CRICKET**

In Women's cricket, India defated Sri Lanka by eight wickets in the third T20 International in Thiruvananthapuram last night to take an unassailable 3-Nil lead in five-match series. Chasing a target of 113 runs, India overhauled the score, posting 115 runs for the loss of two wickets in just 13.2 overs, riding on Shafali Verma's unbeaten 79 off 42 balls. Earlier, put into bat, the visitors scored 112 runs for the loss of seven wickets in stipulated 20 overs. Imesha Dulani with 27 runs was the top scorer for Sri Lanka. For the hosts, Renuka Singh Thakur picked up four-wickets, while Deepti Sharma bagged three wickets. Renuka was declared player of the match. In the first game in Visakhapatnam, India won comfortably by eight wickets. The Women in Blue continued their winning streak in the second match, securing a seven-wicket victory over Sri Lanka. <><><>

**CB/BAIG/PARAS/NET/0359**